మాట్లాడుతున్న పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి ఈశ్వర్, సమావేశానికి హాజరైన కార్యకర్తలు

కాంగ్రెస్ పాలనపై తిరుగుబాటు మొదలైంది

- మూడు నెలల్లో రాష్ట్రం అధోగతి పాలు
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.200కోట్లు రద్దు
- బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, మార్చి 11: 'ఆచరణ సాధ్యం కాని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మూడు నెలలు గడువక ముందే రాష్ట్రం అధోగతి పాలైంది.. సాగునీరు లేక రైతులు గోసపడుతున్నరు.. ఎందుకు గెలిపిస్తిమిరా అంటూ నెత్తినోరు కొట్టుకుంటున్నరు..రాష్ట్రంలో ప్రజల తిరుగుబాటు మొదలైంది.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైన రూ.200కోట్లు రద్దు అయ్యాయి' అంటూ బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. సోమవారం ధర్మపురి, బుగ్గారం మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి, రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంట్, విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు పుష్కలంగా సాగునీటి లభ్యత కల్పించిందన్నారు. గతేడాది ఇదే సమయానికి చెరువుల్లో నీరు మత్తడి దూకిందని గుర్తుచేశారు. కానీ నేడు పచ్చని పంట పొలాలు ఎండుతున్నా పట్టించుకునే నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో నీరంతా సముద్రం పాలు చేసినందువల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు.

సాగు నీరందించడంలో విఫలం

పెగడపల్లి, మార్చి 11 : రైతులకు సాగు నీరందించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. సోమవారం పెగడపల్లిలోని పద్మనాయక కల్యాణ మండపంలో పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పులను ప్రకటించినందుకు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడిప్పుడు ప్రజలకు అర్థమవుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.

బలమైన శక్తి బీఆర్ఎస్

గొల్లపల్లి, మార్చి 11: నిధులు, నీళ్లు నియామకాలతో ఉద్యమం చేసి తెలంగాణ సాధించుకున్న బీఆర్ఎస్ దేశ రాజకీయాల్లోనే బలమైన శక్తి అని, ఏ రాజకీయ పార్టీకి లేని ఖ్యాతి బీఆర్ఎస్ సొంతమని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం గొల్లపల్లిలోని రెడ్డి సంఘం భవనంలో బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణను దేశంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు, పని తీరును ప్రజలు మరువలేరన్నారు. కేసీఆర్ పాలనలో కాళేశ్వరం నీటితో ఒక్క ఎకరం సైతం సాగు కాలేదంటున్న జీవన్‌రెడ్డి, ఇప్పుడు పం ట పొలాలు ఎందుకు ఎండుతున్నాయో స మాధానం చెప్పాలని నిలదీశారు. కాళేశ్వరంలోని 10 టీఎంసీల నీటిని సముద్రంలోకి వదిలిపెట్టారని, ఇప్పుడు సైతం కాళేశ్వరం వద్ద రోజూ 4వేల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలవుతున్నాయన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 46 వేల చెరువులకు పూడిక తీసి మరమ్మతు చేసినట్లు వివరించారు. 'రైతు బంధు ఇంకా రాలేదు. పింఛన్లు సరిగా రావడం లేదు. కల్యాణ లక్ష్మితో తులం బంగారం ఇవ్వడం లేదు. తెల్ల రేషన్ కార్డు సాకుతో సగం మందిని పథకాలకు అనర్హులు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం' అని దుయ్యబట్టారు. నియోజకవర్గాన్ని తాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఆయా సమావేశాల్లో డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మ, జడ్పీటీసీలు అరుణ, జలంధర్, ఎంపీపీ శంకరయ్య, పాక్స్ అధ్యక్షులు రాజుసుమన్ రావు, ంకట మాధవరావు, ఆర్బీఎస్ కన్వీనర్ భీమయ్య, వైస్ ఎంపీపీలు మహిపాల్‌రెడ్డి, గంగాధర్, ఆవుల సత్యం, రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు, నంచర్ల విండో చైర్మన్ వేణుగోపాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మొగిలి శేఖర్, గాలిపెల్లి మహేశ్, మల్లారెడ్డి, రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించని సమావేశాలు ఎందుకు?

పెగడపల్లి, మార్చి 11: ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తున్నా, అందులో ప్రస్తావించే సమస్యలపై స్పందించనప్పుడు సమావేశాలు నిర్వహించడం ఎందుకని సభ్యులు ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోళి శోభాసురేందర్‌రెడ్డి అధ్యక్షతన పెగడపల్లి మండల సర్వసభ్య సమావేశం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ.. మండల సమావేశాల్లో ప్రస్తావించే సమస్యలపై సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నెలలు గడుస్తున్నా వాటి పరిష్కారానికి కృషి చేయడం లేదని ఆరోపించారు. ల్యాగల మర్రిలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని వాటిని తొలగించాలని ఎంపీటీసీ అంజయ్య కోరారు. మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీరు రావడం లేదని, దీని పట్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఎల్లాపూర్ ఎంపీటీసీ రవీందర్ పేర్కొన్నారు. మండలాభివృద్ధికి అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎంపీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, సూపరింటెండెంట్ చక్రధర్, వైస్ ఎంపీపీ గంగాధర్, విండో చైర్మన్ వేణుగోపాల్, ఎంపీటీసీలు జమున, శోభ, సుప్రియ, రజిత, లచ్చయ్య, డీఈ మురళి, మండల అధికారులు శంషేర్‌అలీ, ఆదిత్య, శ్రీనివాస్, నరేశ్, వెన్నెల, కీర్తి, మహేశ్వరి, సుభద్ర, అనిల్‌కుమార్ తదితరులున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శోభ

తాగునీటి ఇబ్బందులు లేకండా చూడాలి

మేడిపల్లి, మార్చి 11 : వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎంపీపీ దోనకంటి ఉమాదేవి పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోఎంపీపీ ఉమాదేవి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా వివరాలు చదివారు. గ్రామాల్లో పశువుల తొట్టిల్లో నీళ్లు నింపాలని కోరారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీటీసీలు, ఉద్యోగులను ఎంపీపీ ఉమాదేవి సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ వసంత, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రవీందర్‌రావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, GADDAM RANJITHA, R/o. 5-51/B, Shatrajpally, Vemulawada, Rajanna Sircilla, TS, Have changed my name as KALLEM RANJITHA, W/o. KALLEM THIRUPATHI REDDY NT-328086

★I, Tadaka Shylaja S/o. Laxman R/o. H.No. 2-3-30, Ashok Nagar, Sircilla TS have changed my name as Mora Shailaja W/o. Mora Srihari NT-328086

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

యువతకు ఉపాధి కల్పిస్తాం

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మెట్‌పల్లిలో మెగా జాబ్ మేళాకు స్పందన

ఇంటర్వ్యూను పరిశీలిస్తున్న సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, మార్చి 11: నియోజకవర్గ అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం తన వంతు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం మెట్‌పల్లిలోని వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గానికి చెందిన యువతకు ఉద్యోగాలు ఇప్పించేందుకు 60 కంపెనీలతో జాబ్‌మేళాను ఏర్పాటు చేశామన్నారు. ఇంటర్వ్యూకు సుమారు 3500 మంది హాజరుకాగా రెండు వేల మంది యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. ఉద్యోగం రాని నిరుద్యోగ యువకులు అధైర్యపడొద్దని, భవిష్యత్‌లో జాబ్ మేళాలతో పాటు వ్యాపార అవకాశాల కోసం దిగ్గజాలతో సమావేశాలు ఏర్పాటు చేసి యువత వ్యాపార రంగం వైపు వెళ్లేలా సహకరిస్తానని పేర్కొన్నారు. నిరుద్యోగ యువకులు జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు వచ్చిన వివిధ కంపెనీల ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలతో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి మండలాలకు చెందిన నిరుద్యోగ యువకులు వేలాదిగా తరలివచ్చారు. కార్యక్రమంలో మెట్‌పల్లి , కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్లు సుజాత, లావణ్య, ఎంపీపీ సాయిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, నాయకులు రాజేశ్, తిరుపతిరెడ్డి, రమేశ్, జగన్‌రావు, కౌన్సిలర్లు పురుషోత్తం, కిషోర్, బీఆర్ఎస్ నాయకులు దశరథరెడ్డి, శ్రీనివాస్, సుమన్, శ్రీనివాసరావు, లింగాగౌడ్, పాల్గొన్నారు.

రైతుల సౌకర్యార్థమే గోదాముల నిర్మాణం

కోరుట్ల రూరల్, మార్చి 11: రైతుల సౌకర్యార్థమే ఎరువుల గోదాములను ఏర్పాటు చేస్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం ఏకీన్‌పూర్ సహకార సంఘం పరిధిలో గల పెద్దాపూర్, నాగులపేటలో నిర్మాణం చేపట్టిన ఎరువుల గోదామును ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు సహకార సంఘాల్లో అందిస్తున్న రుణాలను వినియోగించుకోవాలన్నారు. ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచేందుకే గోదాములను ఏర్పాటు చేశామన్నారు. ఆయా కార్యక్రమాల్లో సహకార సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి నర్సారెడ్డి, ఉపాధ్యక్షుడు చేపూరి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, ఎంపీపీ సాయిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం

- మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, మార్చి 11: సమష్టి కృషితో పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటి వరకు మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేయలేదన్నారు. వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం టీయూఎఫ్‌డీసీ నిధులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. రంజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ముస్లింలకు ఇబ్బందులు కలుగకుండా చర్య లు తీసుకోవాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చె ల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య కోరారు. అంతకుముందు అధికారులు పలు అభివృద్ధి పనుల ఆమోదం, బి ల్లుల చెల్లింపు కోసం 13 అంశాలను సభలో ప్రవేశపెట్టారు. పలు అంశాలపై చర్చించిన కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. జీఎస్ గార్డెన్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లే అవుట్లు ఏర్పాటు చేశారని, ముఖ్య కూడళ్లలో ఛత్రపతి శివాజీ విగ్రహంతో పాటు మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లు విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మి, టీపీవో ప్రవీణ్, టీపీఎస్ రమ్య, జేఏవో శివ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఫ్రీగా కరెంట్ ఇవ్వాలి

అర్హులైన తెల్ల రేషన్ కార్డులందరికీ ఫ్రీ కరెంట్ సదుపాయం కల్పించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలో గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న చాలమంది 200 యూనిట్ల ఫ్రీ కరెంట్‌కు దూరమైనట్లు తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ల తప్పిదంతో అర్హులైన లబ్ధిదారులకు కరెంట్ బిల్లులు వచ్చాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫ్రీ కరెంట్ సదుపాయం కల్పించాలని కోరారు. అంతకుముందు పారిశుధ్య కార్మికులను కలిసిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అనిల్, మైనారిటీ అధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, మోర్తాడు లక్ష్మీనారాయణ, సజ్జ, తదితరులున్నారు.

కోరుట్లలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

అంబులెన్స్‌లోనే ప్రసవం

మల్యాల, మార్చి 11: బల్వాంతపూర్ గ్రామానికి చెందిన షేక్ హసీనాబీకి ప్రసవ నొప్పులు రావడంతో '108'కి సమాచారం అందించారు. స్పందించిన 108 సిబ్బంది మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బల్వాంతపూర్ గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలోనే షేక్ హసీనాబీని అంబులెన్స్‌లో ఎక్కించుకుని జగిత్యాలలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎం టీ జ్యోతి ప్రథమ చికిత్సను అందించి ప్రసవాన్ని సైతం నిర్వహించారు. హసీనాబీకి ఇది నాలుగవ కాన్పు అయినప్పటికీ అంబులెన్స్ సిబ్బంది సాధారణ ప్రసవం చేశారు. హసీనాబీ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించిన ఈఎంటీ జ్యోతిని, పైలట్ అనిల్ కుమార్‌ను స్థానికులు ప్రసంసించారు.

వేతనాలు చెల్లించాలి

జగిత్యాల, మార్చి 11: మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఇందూరు సులోచన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10వేల వేతనం వెంటనే పెంచాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్షురాలు గౌరవ్వ, కోశాధికారి వెంకటాచారి, ఉపాధ్యక్షులు సరిత, నర్సవ్వ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యాదాద్రి సాక్షిగా దళిత ఉప ముఖ్యమంత్రికి అవమానం

జగిత్యాల రూరల్, మార్చి 11: యాదాద్రి సాక్షిగా దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించారని మాలమహానాడు ఆఫ్ ఇండియా నాయకులు వాపోయారు. యాదాద్రి ఆలయంలో పూజల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దంపతులతో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పీటలపై కూర్చున్నారని, డిప్యూటీ సీఎం భట్టికి మాత్రం కాస్త తక్కువగా ఉన్న పీటలు వేశారన్నారు. కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

అత్యవసర పరిస్థితులు ఎదుర్కోవడానికే ఎన్‌డీఆర్ఎఫ్

జగిత్యాల, మార్చి 11: ప్రకృతి వైపరీత్యాలను, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఏర్పాటు చేసిన ఎన్‌డీఆర్ఎఫ్ దళం ఈనెల 11 నుంచి 18వ తేదీ వరకు జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్‌డీఆర్ఎఫ్ దళం అధికారులతో కలిసి కలెక్టర్ మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర కుమార్ నేతృత్వంలో దళం జిల్లాలో పర్యటించి, విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలు, యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

జగిత్యాల, మార్చి 11: ప్రజావాణిలో వచ్చే సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చే అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. పేద వర్గాల కోసం ప్రవేశ పెడుతున్న పథకాలు వారికి అందేలా చూడాలని తెలిపారు. భూసమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పన, ఆర్థిక సహకారం వంటి అంశాలపై 47 అర్జీలు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అనుమానంతోనే యువకుడి హత్య

- నిందితుడి అరెస్టు

రాయికల్, మార్చి 11: తన భార్యతో చనువుగా ఉంటుండనే అనుమానంతో యువకుడిని హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేశారు. తాట్లవాయిలో ఈనెల 7న జరిగిన నాగెల్లి సురేశ్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. డీఎస్పీ రఘుచందర్ సోమవారం రాయికల్ పోలీస్ స్టేషన్‌లో తెలిపిన వివరాల ప్రకారం... తాట్లవాయి గ్రామానికి చెందిన నాగెల్లి సురేశ్ (24), భూమేశ్ వరుసకు అన్నదమ్ములు. వీరు ఇరుగుపొరుగునే ఉంటారు. ఉపాధి నిమిత్తం భూమేశ్ దుబాయికి వెళ్లాడు. కాగా భూమేశ్ భార్యతో సురేశ్ చనువుగా మాట్లాడుతుండడంతో సురేశ్‌ను పలుమార్లు భూమేశ్ హెచ్చరించాడు. అయిన సురేశ్ పద్ధతి మార్చుకోకపోవడంతో 2023 అక్టోబర్‌లో భూమేశ్, సురేశ్‌ను చంపాలనే పగతో స్వదేశం వచ్చాడు. ఈ నెల 7న ఇంట్లోంచి తన బైక్‌పై పొలానికి వెళ్తున్న సురేశ్‌ను గమనించాడు. అంతకుముందే తన బైక్‌పై వెళ్లిన భూమేశ్ పొదల్లో బైక్‌ను పార్క్ చేసి రోడ్డుపైకి నడుచుకుంటూ వచ్చి సురేశ్ కోసం ఎదురు చూశాడు. సురేశ్ బైక్‌పై రావడం గమనించి తనను పొలందాక తీసుకెళ్లాలని కోరాడు. పొలం గట్టువరకు వెళ్లగానే భూమేశ్ అదను చూసి తాను వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో సురేశ్‌ను విచక్షణరహితంగా పొడిచాడు. తప్పించుకునే ప్రయత్నంలో సురేశ్ తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పడిపోగానే అదే కత్తితో శరీరంపై పలు చోట్ల పొడిచి అదే బావిలో తోసేశాడు. ఈక్రమంలో నిందితుడి సెల్‌ఫోన్ అదే బావిలో పడిపోయింది. తన శరీరంపై పడ్డ రక్తం మరకలను పంపుసెట్ వద్ద కడుక్కొని తన బైక్‌పై, ఇంటికి వెళ్లి స్నానం చేసి వేములవాడ జాతరకు వెళ్లాడు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గాలించగా సోమవారం భూమేశ్ తన ఇంటివద్ద ఉదయం పట్టుబడినట్లు డీఎస్పీ చెప్పారు. బావిలో పడ్డ మొబైల్, హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు భూమేశ్‌ను సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్‌అలీఖాన్, ఎస్ఐ అజయ్ ఉన్నారు.

దుబ్బ రాజన్న ఆలయంలో మహారుద్రాభిషేకం

సారంగాపూర్/కోరుట్ల రూరల్/రాయికల్, మార్చి11: సారంగాపూర్ మండలంలోని పెంబట్ల దుబ్బరాజ రాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వైభవంగా మహారుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయంలో ఈనెల 6న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, అన్నపూజ, తలనీలాలు, గండ దీపం, కుంపటి, బెల్లం మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాజన్న, జమున, రమేశ్, విండో చైర్మన్ మల్లారెడ్డి, ఈవో అనూష, ట్రస్టు ఫౌండర్ శంకరయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కోరుట్ల రూరల్ మండలం కల్లూరు గ్రామ శివారులోని శివాలయంలో రాజరాజేశ్వర కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఎమెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల శివపార్వతుల కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు పాల్గొన్నారు. రాయికల్ మండలం అల్లీపూర్ లోని రాజరాజేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించాలి

మల్లాపూర్, మార్చి 11: రాష్ట్ర వ్యాప్తంగా బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎండీ మౌలానా పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో బీడీ కార్మికులతో కలిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఇక్కడ సంఘం మండలాధ్యక్షుడు రాజలింగం, బీడి కంపెనీ టేకేదారులు పాల్గొన్నారు.

'ఐస్‌క్రీమ్' కేంద్రాల్లో తనిఖీలు

మెట్‌పల్లి, మార్చి 11: పట్టణంలోని ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాలు, కిరాణా దుకాణాలు, కూల్‌డ్రింక్ దుకాణాల్లో మున్సిపల్ శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఐస్‌క్రీమ్‌ల నాణ్యత, లేబుళ్లను పరిశీలించారు. లైసెన్స్ లేకుండా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కాగా ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని జరిమానా విధించారు.

సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి, మార్చి 11: జాతీయ లోక్ అదాలత్‌ను